Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 217 | Saturday : 02.08.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :217 | శనివారం 2 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

## మా దగ్గర అటంబాంబు లాంటి ఆధారాలున్నాయి



- ఈసీని విడిచిపెట్టే ప్రసక్తే లేదు..!
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది
- ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయి
- లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

## రష్యాతో భారత్ చమురు బంధమే..



- తమకు చికాకు తెప్పించే అంశం
- అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో
- 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది.

## అనిల్ అంబానీకి కొత్త కష్టాలు



- రిలయన్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ
- ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఆగస్టు 5న ఢిల్లీలోని తన ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సమన్లు
- గత వారం, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఢిల్లీ నుంచి ముంబై వరకు రిలయన్స్ గ్రూప్‌కు సంబంధించిన దాదాపు 35 ప్రదేశాలపై దాడులు
- ఈ దాడుల సమయంలో, అనేక పత్రాలు, ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ రికార్డులు, ఇతర ఆధారాలు స్వాధీనం

## ఎఫ్ 35 విమానాల కొనుగోళ్లకు బ్రేక్



- బ్రిక్స్‌లో భాగమైనందుకు, రష్యా ఆయిల్ కొంటున్నందుకు, తమ వస్తువులపై ఎక్కువ పన్నులు వేస్తున్నందుకు ఇలా అనేక విషయాలను మనసులో పెట్టుకుని ట్రంప్ భారత్‌పై పిడుగులాంటి టారిఫ్‌ను సంధించారు.
- భారత్‌లో పొలిటికల్ దుమారం కూడా చెలరేగింది
- ఈ క్రమంలోనే వాణిజ్య ఒప్పందం గురించి భారత్-అమెరికా మధ్య చర్చలు

## ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్

- చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు
- వైకాపా కక్ష సాధింపు జాబితా పంపుతానని, జగన్ చదువుకోవాలని ఎద్దేవా
- ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు.



## గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని స్పెషల్ ఫోకస్

- రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన
- రాఘవేంద్రప్రసాద్, కల్యాణి దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.4 కోట్లు విరాళం ఇవ్వడం అభినందనీయం
- దాతల విరాళంలోని రూ.40 లక్షలతో బీసీల కమ్యూనిటీ భవన నిర్మానానికి శంకుస్థాపన
- ఎనిమిది నెలల్లో నంది వెలుగు బ్రిడ్జి పూర్తి చేస్తాం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, గుంటూరు**

గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇవాళ(శుక్రవారం) పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలో రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ధూలిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. రాఘవేంద్రప్రసాద్, కల్యాణి దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.4 కోట్లు విరాళం ఇవ్వడం అభినందనీయమని ప్రశంసించారు. దాతల విరాళంలోని రూ.40 లక్షలతో బీసీల కమ్యూనిటీ భవన నిర్మానానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఈ భవన నిర్మాణ శంకుస్థాపన చేపట్టిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అంతకు ముందు.. గుంటూరు నగరాభివృద్ధిపై నగర కార్పొరేషన్ లో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు నగరంలోని సమస్యలపై - మిగతా3లో

## లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ

- 'కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఘోరంగా విఫలమైంది
- ప్రజల తిరస్కరణకు గురైన కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది
- లిక్కర్ స్కాం పేరుతో ప్రజల దృష్టిని మరల్చాలని భావిస్తుంది
- అడ్డగోలుగా కేసులు పెడుతున్నారు.
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఏపీలో లిక్కర్ స్కాంలో కూటమి నేతలు రోజుకో పిట్ట కథ చెబుతున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ప్రజల దృష్టిని మరల్చడానికి లిక్కర్ స్కాంను తెర మీదకు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. పెద్ద పెద్ద లిక్కర్ బ్రాండ్లు తీసుకువస్తే లిక్కర్ రెవెన్యూ పెరగాలి కదా? అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. 'కూటమి ప్రభుత్వం - మిగతా3లో



## సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఉపరాష్ట్రపతి పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల
- పదవి ఖాళీ అయితే వెంటనే భర్తీ చేయాలన్న నిబంధన ఉండటంతో ఉపరాష్ట్రపతి రాజీనామా అధికారికంగా ఆమోదం పొందిన వెంటనే సన్నాహాలు
- లోక్ సభ, రాజ్యసభల్లో సభ్యులంతా ఓటు హక్కు కలిగి ఉంటారు
- రాష్ట్రపతి ఎన్నికల్లో అయితే ఎమ్మెల్యేలు కూడా ఓటర్లుగా కూడా ఉంటారు.

## చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం

- ఆటోలో ప్రయాణించి.. ఔరా అనిపించి
- పింఛన్ల పంపిణీ అనంతరం ఆటోలో ప్రజావేదిక వద్దకు
- మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్
- కడప స్టీల్‌ప్లాంట్ లో 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభం
- మహిళను బూతులు తిడితే మందలించాల్సిన జగన్ ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు
- జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జమ్మలమడుగు**

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లుగానే మారిపోయాడు. ఔరా అనిపించేలా ఆటోలో ప్రయాణించి అందరినీ ఆశ్చర్య పరిచారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజవర్గం చెరువు ఊరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి ప్రజావేదిక ఏర్పాటు చేసిన జమ్మలమడుగు వరకు ఆయన వాహనంలో కాకుండా అక్కడి నుంచి జగదీష్ కు చెందిన ఆటోలో ప్రజావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం - మిగతా3లో



## జనాలు మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి

- 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు.. ఇంకా జగన్ నామ జపం చేస్తున్నారు.
- చిట్టినాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయింది
- జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు..
- జగన్ విషయాలు మాట్లాడటం, ఆయన్ను తిట్టడం మాత్రమే చేస్తుంది
- చంద్రబాబుకు అంబటి రాంబాబు కౌంటర్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

జగన్‌ను ఆపడం చంద్రబాబు, చిట్టినాయుడు తరం కాదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు.. ఇంకా జగన్ నామ జపం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీల సంగతి మరిచిపోయి - మిగతా3లో

## మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి
# పరామర్శించిన తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు01:**
శ్రీకాళహస్తితిరుపతిలోని సంకల్ప హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్నటు వంటి మాజీఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులుతో కలిసి పరామర్శించిన శ్రీకాళ హస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తలపాదామోదరం రెడ్డి. తలపాదామో దరం రెడ్డి, మాట్లాడు తూ చెంచు రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆ దేవదేవుని ప్రార్థి స్తున్నామని వారు ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని కాంక్షించారు. పరామర్శిం చిన వారిలో తిరుపతి జిల్లాయువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండలఅధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఆంటోనీ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత బాల గంగాధర్ తిలక్ వర్ధంతి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు01:**
శ్రీకాళహస్తి భారతస్వాతంత్ర్య సమరయోధులు ప్రజలలో జాతీయతా స్ఫూర్తిని రగిలించిన కీ.శే.శ్రీబాలగంగాధర్ తిలక్ వర్ధంతిని పురస్కరించుకుని, తిరుపతి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్ష తన మాజీ జిల్లా అధ్యక్షులు డా. చంద్రప్ప పుష్పాంజలితో నివాళులు అర్పించారు. నాయకత్వం, త్యాగం, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం అయిన తిలక్ సిద్ధాంతాలు ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# స్కూటర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 01:**
స్కూటర్ బోల్తాపడి వ్యక్తికి గాయాలైన సంఘటన శుక్ర వారం చౌడేపల్లిలో చోటు చేసుకుంది. బాధితుని కథనం మేరకు... మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలకు చెందిన ఉత్తరాది రమణ గ్రామానికి సమీపంలోని సచివాల యం వద్దకు తన టువీలర్ పై బయలుదేరాడు జంగాలపల్లి క్రాస్ వద్ద స్కూటర్ అదుపు తప్పి కిందకు పడింది. రమణ కు తీవ్ర గాయాలయ్యాయి గాయపడ్డా అతన్ని 108 సేవలు ద్వారా మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## 2 న అన్నదాత సుఖీభవ - మొదటి విడత
# పి.యం కిసాన్ - 20 వ విడత నిధులు విడుదల

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు01:**




ఈనెల 2న శనివారం అన్నదాత సుఖీభవ మొదటి విడత సీఎం కిసాన్ 20వ విడత నిధు లు విడుదల మండల వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చౌడేపల్లి మండలంకు సంబంధించి మొదటి విడత నిధులు4.29 కోట్లరూపాయలు 6129 మంది రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపా యల చొప్పున మొత్తం ఒక రైతు కుటుంబానికి 7 వేల రూపాయలు చొప్పున విడుదల చేయ డం జరుగుతుందన్నారు. ఈ లబ్ది మొత్తం ఆధార్ లింక్ అయిన రైతు బ్యాంక్ అకౌంటుకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా రాష్ట్రంలోని ప్రతిరైతు సేవా కేంద్రంలోనూ రైతులకు ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని చూపించవలసిందిగా ఆదేశాలు రావడం జరిగిందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి మండలంలో అన్నదాత సుఖీభవ పథకం లో లబ్ది పొందు తున్న రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనవలసిందిగా కోరుతు న్నామన్నారు.

# బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 01:**
చిత్తూరుజిల్లా చౌడేపల్లిమండలం దిగువ పల్లి గ్రామం నందు కొలువైనశక్తిస్వరూపిణి జగజ్జనని లోకమాత ఆయన బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహు కాల అభిషే కాన్ని సాంప్రదా యబద్ధంగా నిర్వహిం చారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితు లు ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించి అనంత రం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అభిషేకాలు నిర్వహించారు. రాహుకాల అభిషేకం దంపతుల సమక్షంలో చేయడం వల్ల వారి కుటుంబా లతో పాటు లోకం సుభిక్షంగా ఉంటుందని వేద పండితులు అంటున్నారు. అనంతరం అమ్మవారిని రంగురంగుల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తర్వాత పాత కళ్యాణ కట్ట వద్ద అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ అన్నదానశిబిరం ప్రతి శుక్రవారం వచ్చిన భక్తులకు అందుబాటులో ఉంటుందని ఈవో మరియు ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది, సౌకర్యాలను సమకూర్చారు.

## కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో కలప రవి పుట్టినరోజు వేడుకలు.

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 01:**



అన్నమయ్యజిల్లా పీలేరు జనసేన పార్టీ ఉమ్మడిచిత్తూరుజిల్లా కార్య దర్శి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలప రవి పుట్టినరోజు అంగరంగ వైభ వంగా జరిగింది.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబురెడ్డి, పీలేరు నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్, పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి,పట్టణ అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర, సింగల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డప్ప రెడ్డి, కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోల కిషోర్ నాయుడు, పోలిశెట్టి సురేంద్ర,రామకృష్ణా రెడ్డి,యువనాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి,రెడ్డి ముని,వెంకీ,సురేష్, తూగంటి రెడ్డప్ప,రమేష్, పాల్గొన్నారు.

## పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యకు
# జన్మదిన శుభాకాంక్షలు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్01:**
టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యకు ఉమ్మడి చిత్తూరు జిల్లా రాష్ట్ర నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఆయన నివాసంలో కలసి సత్కరించారు. ఆయనను కలసిన వారిలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ మునిచంద్రా రెడ్డి, మల్లిఖార్జున గౌడ్ తదితరులు ఉన్నారు.

# కొత్త పెన్షన్లు పంపిణీ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 01:**
అన్నమయ్యజిల్లా పీలేరు పేదప్రజల కనీస అవసరాలు తీర్చడం,వారి జీవన ప్రమా ణాలు మెరుగు పరచడంకోసం వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు "ఎన్టీఆర్ భరోసా " పింఛన్ పథకం ఎంతో ఉపయోగకరమని తెలుగుదేశం పార్టీనాయకులు నారే సతీష్‌రెడ్డి అన్నారు. అర్హులైన నిరుపేదలు వితంతువులు ఎన్టీఆర్ భరోసా పథకానికి దరఖాస్తుచేసుకోవడంతో గ్రామ పరిధిలో 9మందికి కొత్తగామంజూరైన పెన్షన్లను పంపిణీచేశారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సిగ్బతుల్లా, వీఆర్వో యల్లప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ, మహిళా పోలీస్ నాగ మౌనిక, డిజిటల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం అంగన్వాడీ కేంద్రంలో
# ఘనంగా తల్లిపాలు వారోత్సవం.

**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు01:**



పలమనేరుటౌన్ రంగాపురం అంగన్వాడి కేంద్రం నందు వర్కర్ చిలకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాలు వారోత్సవం నిర్వహించి నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ తల్లిపాలు వారోత్సవాలకు ఐసి డిఎస్ సూపర్వైజర్ నజ్మా ముఖ్య అతిథిగా హాజరై అక్కడ వచ్చిన గర్భవతులు బాలింతలతో మాట్లాడు తూ గర్భవతులు ప్రసవించినగంట వ్యవధిలో బిడ్డకుమురు పాలు తాగించాలని సూచించారు. తల్లిపాలు వలన బిడ్డఆరోగ్యంతో పాటు చాలా లాభాలు ఉన్నాయని దానివలన బిడ్డకు సరైన పోషకాహారం అందుతుందని, రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుందని, సులువుగా జీర్ణశక్తి కలుగుతుందనిపేర్కొన్నారు. అదేవిధంగా బిడ్డకు అలర్జీ ప్రమాదాలు తగ్గుతాయని, త్వరగా బ్రెయిన్ అభివృద్ధి చెందుతుందని వివరించారు. తల్లిపాలు వలన తల్లికిప్రసవంనుండి త్వరగారికవరీ అవుతుందని,త్వరగా బరువు తగ్గడానికి దోహదపడుతుందని,తల్లి బిడ్డల మధ్య దృఢత్వం అవుతుందని, తల్లుల్లో క్యాన్సర్ డయాబెటిస్ ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి అన్నారు. ప్రస్తుతం తల్లిపాలు వలన తల్లికి బిడ్డకి కలిగే ప్రయోజనాలను ఇప్పటివరకు తెలుసుకున్నాంఅని వాటిని పాటించాలని పిలుపునిచ్చారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలకు గర్భవతులు బాలింతల కోసం పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నారని వివ రించారు.అంగన్వాడి కేంద్రానికివచ్చే పౌష్టి కాహారాన్ని ఎప్పటికప్పుడుతీసుకొనిదుర్వి నియోగం చేయకుండా వినియోగం చేసు కొని తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు.అదేవిధంగా డబ్బాపాలతోపోలిస్తే తల్లిపాలు ఆధా అవుతుందన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరునెలల వరకుతల్లి పాలు ఇవ్వాలని 7వ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లి పాలు ఇవ్వాలన్నారు. 1000 రోజులు సంరక్షణ గురించి అక్కడికి వచ్చిన గర్భవతులు బాధితులకు క్లుప్తంగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిలా,అంగన్వాడి హెల్పర్ పరిమళ,ఆశా వర్కర్ లతా, గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలసిన టిడిపి నాయకులు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 01:**



చిత్తూర్ జిల్లా ఎస్పీవిఎన్ మణికంఠ శుక్రవారం రోజు వెదురుకుప్పం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కు సాధారణ పర్యటన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, బూత్ కన్వీనర్ బోడిరెడ్డి మోహన్ రెడ్డి సర్పంచ్ కటారి మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు పుల్లూరు సుధాకర్ రెడ్డి బూత్ కన్వీనర్ మల్లికార్జున్ యాదవ్, యువ నాయకులు అరగొండ మురళీమోహన్ రెడ్డి. టిడిపి మాజీ మండ ల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి కార్యక్రమంలో ఏఎంసి. రెడ్డి, చిరంజీవిరెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఏం మొహం పెట్టుకొని జనంలోకి వెళ్తావు జగన్

### ప్రజలను దోచుకునేందుకే పరిపాలన చేశావ్
### పరదాల జగన్ రెడ్డి మీరా ప్రజా సమస్యలపై ప్రశ్నించేది
### అవినీతి సొమ్ముతో బలనిరూపణ అవసరమా
### నీ హయాంలో ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల నుంచి మంత్రులు జైలుపాలు
### రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డిని జనం నమ్మే పరిస్థితి లేదు
### మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 01:**
రాష్ట్రాన్ని అన్ని విధాలా సర్వనాశనం చేసిన జగన్ రెడ్డిఏ మొహం పెట్టుకుని జనంలోకి వెళ్తావని రోడ్లు భవనాల శాఖమాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి ప్రశ్నించారు. పలమనేరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. అయితే సిగ్గు శరం లేని వైసిపి బాబు షూటి మోసాల గ్యారెంటీ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లడం హాస్యస్పదమన్నారు. వైసిపి వారు చేసిన మోసాల వల్ల 11 సీట్లకే పరిమితమయ్యారని వైనాట్ 175 ఎక్కడికి పోయిందని ఎద్దేవా చేశారు. భారతదేశంలోనే ఎక్కడ లేనివిధంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపారని వివరించారు. ప్రజలను దోచుకునేందుకే జగన్ రెడ్డి పాలన చేశారని నాడు పరదాల మాటున పాలన చేసిన మీరా ప్రజా సమస్యలపై ప్రశ్నించేదని నిలదీశారు. ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు మంత్రులను జైలులకు పంపించిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని, దోపిడీదారులను, కిరాయి రౌడీలను, గంజాయి బ్యాచ్ లను పరామర్శిస్తారా అని విమర్శించారు. ఆనాడు చేసినా అరాచకాలకు పెట్టుబడిదారులు జగన్ పారిపోయేలా చేసాడని నేడు పెట్టుబడులు వరదల క్యూ కడుతున్నాయన్నారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని నేడు చంద్రబాబు నాయకత్వంలో దేశంలో తలెత్తుకునేలా రాజధాని నిర్మాణ పనులు సాగుతున్నాయని పోలవరాన్ని పరిగెత్తిస్తున్నామన్నారు. అవినీతి సొమ్ముతో బలనిరూపణ కోసం అమాయకుల ప్రాణాలు తీయడమేంటని ఆవేదన వ్యక్తపరిచారు. విజినరీ గల నాయకునితోనే రాష్ట్రం సర్వోత్తమముకాభివృద్ధి సాధ్యమని ఆ దిశగా కోటమి ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. ఇక ఆర్అండ్ బి కాంట్రాక్టర్లు తలెత్తుకునే తిరిగే స్థితి నుంచి ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో రహదారులన్నీ అభివృద్ధి చేయడమే గాక పరిశ్రమల కోసం అన్నీ బాగు చేస్తున్నామని నేను నేషనల్ హైవే రోడ్లన్నీ కూడా పూర్తి చేయబోతున్నామన్నారు. కాబట్టి జగన్ రెడ్డిని జనం నమ్మే పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఇక పలమనేరు నియోజకవర్గంలో శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి అభ్యర్థన మేరకు సూచించిన రోడ్లన్నింటినీ పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి తోపాటు డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 01:**
వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామం నందు కొత్త పెన్షన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ అందిస్తున్న వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జి,మాజీ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు స్థానిక మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి నాయకులు బోడిరెడ్డి. రామకృష్ణారెడ్డి, బండి.ఆనందరెడ్డి, బోటిరెడ్డి.చెంగల్ పండురెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు. తిరుమలరెడ్డి, చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి
# బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన వీకోట టిడిపి నేతలు



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 01:**
వి.కోటకు మంజూరైన బైపాస్ రోడ్డు అలై న్మెంట్ మార్చి గత పాలకులు మండల అభివృద్ధిని విస్మరించి ఈ ప్రాంత అభివృ ద్ధికి అన్యాయం చేశారని వివరించారు. జేఏసీ నేతృతంలో ఈ అంశంపై రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంను ఆశ్రయించి స్టేటస్కో కొనసాగిస్తున్నామని తెలియజేశారు.ప్రస్తుతం మంజూరైన మదనపల్లి కృష్ణగిరి రహదారి విస్తరణలో భాగంగా వీకోట తూర్పు వైపున నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మించాలని శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి మంత్రికి వివరించారు. నాయకుల నుంచి వినతిపత్రం స్వీకరించిన మంత్రి ఈ అంశాన్ని మొదటి ప్రాధాన్య తగా తీసుకొని వీకోటకు తూర్పు వైపున నాలుగు లైన్లు రోడ్డు వచ్చేలా ఎన్ హెచ్ఏఐ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏఎం రంగనాథ్..మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మైందల రామచంద్రుడు..జిల్లా తెలుగు యువత కార్యదర్శి శబరిష్. మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్మూర్తి.. నారాయణస్వామి.. నాయకులు మురుగేష్.. రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# క్రొత్త పెన్షన్లతో అధికారులు.

**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు01:**



పలమనేరు నియోజకవర్గ వీకోట మండలం. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వీకోట మండ వానికి మంజూరైన 181 క్రొత్త పెన్షన్లను అధికారులతో కలిసి వీకోట మండల పార్టీ అధ్యక్షులు ఏం రంగనాథ్ ప్రారంభించినారు. అట పిమ్మట ప్రతి గ్రామం లోనూ తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల నాయకులు అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీకోట మండల పార్టీ అధ్యక్షుడు ఏఎం రంగనాథ్‌తో పాటు మండల అభివృద్ధి అధికారి ఈస్వరన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం

-మొదటిపేజీ తరువాయి

రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు. కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి



చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా మని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి...ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

చెప్పినట్టే శనివారం అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు.

## జనాలు మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి

-మొదటిపేజీ తరువాయి

జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని అన్నారు. చిట్టినాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందని ఎద్దేవా చేశారు. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోంమంత్రి వంగలపూడి అనిత ఆ పని మాత్రం చేయడం లేదని అన్నారు. జగన్ విషయాలు మాట్లాడటం, ఆయన్ను తిట్టడం మాత్రమే చేస్తుందని మండిపడ్డారు. వంగలపూడి అనిత జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుందని అంబటి రాంబాబు అన్నారు. జగన్‌ను తిడితేనే మంత్రి పదవి ఉంటుందని ఆమె భావిస్తున్నారని విమర్శించారు. తల్లి, చెల్లె వాటాల గురించి హోంమంత్రి చెబుతుందని.. మీ కుటుంబాల గురించి మాకు తెలియదా అని సంచలన వ్యాఖ్యలు చేశారు. చెక్స్ కేసులో మీరు కోర్టులకు వెళ్లలేదా అని నిలదీశారు.

వైసీపీ హయాంలో మంత్రివర్గంలో పనిచేసిన వారిని జైలుకు పంపుతున్నారని అంబటి రాంబాబు అన్నారు. అయితే ఏమవుతుంది.. రేపు మేం అధికారంలోకి వచ్చాక మావాళ్లు కూడా ఇదే చేయమంటారు కదా అని వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు పెడుతూ చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే కొందరు ఐపీఎస్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మీరేమీ అతీతులు కాదని.. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు. నారా లోకేశ్ ఇప్పుడు హైక్యాష్‌గా మారిపోయారని అంబటి రాంబాబు విమర్శించారు. అధికారం మూణ్నాళ్ల ముచ్చట అని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారంగా మాట్లాడారని కేసులుపెట్టారు కదా.. మళ్లీ ఆయనపై ఎందుకు దాడి చేస్తున్నారని ప్రశ్నించారు. మా నాయకుడిని మేం పరామర్శిస్తే తప్పేంటని నిలదీశారు. వాళ్లు నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులే తప్ప నేరస్తులు కాదని స్పష్టం చేశారు. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైళ్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలానే విన్నామని ఎద్దేవా చేశారు. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్థితి తమకు పట్టలేదని అన్నారు. జనం రాకపోతే అసలు లాఠీచార్జ్ ఎందుకు చేశారో హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మా తోకలు కట్ చేయడం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి అని సెటైర్లు. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా జనాలు నమ్మరని స్పష్టం చేశారు.

## కమలం వైపు ..వైసీపీ నేతలు

**విజయవాడ :** రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్డి బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయననే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల



నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయిపోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేతలంతా బిజెపిలోకి క్యూ కడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహితుల ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోందిప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓ 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళు న్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ. ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే ఏపీలో ఒకేసారి రాజకీయ ప్రకంపన రేగే అవకాశం కనిపిస్తోంది.

## లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ'

-మొదటిపేజీ తరువాయి

ఏడాదిలోనే ఘోరంగా విఫలమైంది. ప్రజల తిరస్కరణకు గురైన కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది. లిక్కర్ స్కాం పేరుతో ప్రజల దృష్టిని మరల్చాలని భావిస్తుంది. అడ్డగోలుగా కేసులు పెడుతున్నారు. స్కాం ఎక్కడో ఇప్పటికీ తెలియడం లేదు. లిక్కర్ స్కాం డబ్బులు గల్ఫ్ అంటారు.. ఆఫ్రికా అంటారు.. ఎన్నికల్లో ఖర్చు పెట్టారు అన్నారు. రోజూ ఏదో ఒక పిట్టకథ చెప్తున్నారు. లేని.. జరగని ఒక స్టోరీ చెప్పి అక్రమ కేసులు పెడుతున్నారు. లిక్కర్ స్కాం పేరుతో ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసుల పేరు చెప్పు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకుంటున్నారు. ప్రజల్లోకి వైఎస్ జగన్ వెళ్లకుండా అడ్డుకోవడానికి ఏదో ఒక డైవర్షన్ చేస్తున్నారు ఏపీలో ఒక %జుజవీ% ఇద్దరు %ణజవీ% లు ఉన్నారు. ఇద్దరు %ణజవీ%లలో ఒకరు డిప్యూటీ సీఎం అయితే, మరొకరు డీఫ్యాక్టో సీఎం. వీరు ప్రజా సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. లిక్కర్ కేసులో అరెస్టులు ఎందుకు చేస్తున్నారు.. స్కాం ఎక్కడ జరిగిందో చెప్పాలి కదా. లిక్కర్ స్కాంలో అసలు దొంగ చంద్రబాబే. 2019-2024 మధ్యం స్కాం జరగలేదు. 2014-2019 మధ్య జరిగింది అసలైన లిక్కర్ స్కాం. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి చంద్రబాబు గండి కొట్టారు.

లిక్కర్ స్కాంలో రోజుకో పిట్ట కథ చెప్తున్నారు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగింది. కూటమి ప్రభుత్వం తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగిందా?. లిక్కర్ డోర్ డెలివరీ చేసి బలవంతం తాగించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. 11 కోట్లు సీజ్ చేశారు.. అవి ఎవరివి?. అతని స్టేట్మెంట్ ఏమైనా రికార్డ్ చేశారా?. కేసిరెడ్డి ఎన్నికల ముందు డబ్బు దాస్తే ఇంతకాలం అలాగే అక్కడే ఉంటుందా?. లిక్కర్ స్కాం జరగలేదు మిథున్ రెడ్డి ఎక్కడా ఇన్వాల్వ్ కాలేదు. నెల్లూరు ఏమైనా కంచుకోటా.. కంచె వేసి అడ్డుకోవడం ఏమిటి?. మెయిల్స్ చేసి అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు. మీ మాదిరి దిగజారి వ్యవహరించాల్సిన అవసరం లేదు. చంద్రబాబు మేనేజ్ మెంట్ స్కిల్స్ ముందు మేం సరితూగం' అని కామెంట్స్ చేశారు.

## గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ప్రతి మూడు నాలుగు వారాలకు సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనుల్లో నష్టపోయిన 74 మందికి నష్టపరిహారం అందించామని గుర్తుచేశారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ఎనిమిది నెలల్లో నంది వెలుగు బ్రిడ్జి పూర్తి చేస్తామని సంబంధిత పనుల కాంట్రాక్టర్ చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. సెప్టెంబర్‌లో ఇన్నర్ రింగ్ రోడ్డు థర్డ్ ఫేజ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పీవీకే నాయుడు మార్కెట్ స్థానంలో రూపొందించిన డిజైన్ నచ్చలేదని చెప్పారు. ఆ డిజైన్ మార్చాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. గుంటూరు నగరంలో శానిటేషన్ బాగా ఇంప్రూవ్ అయిందని తెలిపారు. నగర సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. మూడు వంతెనల వద్ద నీరు నిల్వకుండా చేయాలంటే 200 ఆక్రమణలను తొలగించాల్సి ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక ప్రక్రియలో భాగంగా ఆక్రమణలను తొలగిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోంది: ఎమ్మెల్యే ధూళిపాళ్ల**

ఏపీ అభివృద్ధికి విరాళం ప్రకటించిన దాతల సహకారం అభినందనీయమని తెలుగుదేశం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను కేంద్ర మంత్రి పెమ్మసాని ద్వారా పరిష్కరించడం అభినందనీయమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశంసించారు.

## ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్

**అమరావతి:** జగన్‌పై భాజపా ఎంపీ సీఎం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుది జగన్ లాంటి కక్ష సాధింపు వ్యక్తిత్వం కాదని అన్నారు. ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్ అని విమర్శించారు. వైకాపా కక్ష సాధింపు జాబితా పంపుతానని, జగన్ చదువుకోవాలని ఎద్దేవా చేశారు. "చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు. పెద్దిరెడ్డిపై సీఎంకు కక్షసాధింపు ఉంటే ఎప్పుడో చర్యలుండేవి. ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు. వైకాపా పాలనలో కూటమి నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. చంద్రబాబు, పవన్‌ను బయటకు రాకుండా అడ్డుకున్నారు. వైకాపా నాయకులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే సీఎం పిలుపే కారణం. వైకాపా హయాంలో జరిగిన ప్రతి అవినీతిపై సీఎం చంద్రబాబు విచారణ జరిపించాలి. రాష్ట్రంలో పోలీసు సిబ్బంది సరిపోకపోతే సీబీఐ, ఈడీ సహకారం కోరతాం. జగన్ అవినీతి కేసుల విచారణ వేగవంతానికి కృషి చేస్తాం. పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక జరగబోతోంది. బీటెక్ రవి భార్య పోటీ చేస్తున్నారు.. తప్పకుండా ఆమె గెలుస్తారు. వైకాపా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్‌కు ఇష్టం లేదు. కేవలం ఆయన కుటుంబం అభివృద్ధి చెందితే చాలు" అని సీఎం రమేశ్ అన్నారు.

## ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణకి విశ్వవిద్యాలయం ఘననివాళి.

**గుడిపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 01:**

ఉప నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.దొరస్వామి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఎందుకు స్థాపింపబడిందినే లక్ష్యానికి ఆయన పరిపూర్ణంగా అర్థం చెప్పారు.ద్రావిడ సంస్కృతి విశిష్టతను విస్తృతంగా పరిశోధించ దానికి నెలకొల్పినా అన్ని ద్రావిడ భాషల్లోని సాహిత్యాలు అనువాద రూపంలో వినిమయం కావాలని ఆయన కోరుకున్నాడు. అందు చేతనే అన్ని భాషా శాఖలకు అనువాద అధ్యయన శాఖలుగా నామకరణం చేశారు. ద్రావిడ సంస్కృతిలోని జానపద మౌలికాంశాలను విశేషంగా గుర్తించడానికి అనువుగా దేశిసిరి ప్రాంగణాన్ని మరియు శిల్పవని ఏర్పాటు చేశారు.అలాగే ద్రావిడ సంస్కృతి పై జరుగుతున్న విశేషమైన పరిశోధనలన్నీ విస్తృ తంగా ప్రపంచంలోకి తీసుకు వెళ్లడానికి 'ప్రసారాంగ' కేంద్రానికి రూపకల్పన చేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఆయన చేసిన కృషి అనన్యమైంది. నాలుగు డిపార్ట్మెంట్లుగా ఉన్న విశ్వవిద్యాలయాన్ని 15 డిపార్ట్మెంట్లుగా విస్తరించారు. అలాగే తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రభుత్వాల నుంచి నిధులను విశ్వవిద్యాలయమునకు తీసుకురావడానికి విశేషమైన కృషి చేశారు. విశ్వవిద్యాల యమునకు శాశ్వత ఉద్యోగుల రూపకల్పనకు ఆయన విశిష్ట కృషి చేశారు కీర్తిశేషులు గంగిశెట్టి లక్ష్మీనారాయణ గారు ద్రావిడ విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిర్వ్యాజమైన ప్రేమతో పని చేశారని చెప్పడం కొరకు ఈ విషయాలను ప్రస్తావించాను. వారి స్ఫూర్తి నిరంతరం మనతో నిలిచి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 2006 ప్రాంతంలో విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడానికి చాలా ప్రయత్నం చేశారు. ఆయన కల ఇప్పుడు వాస్తవ రూపాన విశ్వవిద్యాలయమునకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు అయిన సందర్భంగా ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము అని తెలియజేశారు. విశ్వవిద్యాలయంలోని ఉద్యోగులు ఆయనతో ఉన్న తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని నివాళులు అర్పించారు.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో

## గిరిధర్ బాబు చెక్కు నత్తం మణి





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 01:** కుప్పం మున్సిపాలిటీలోని 22వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉంది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు స్థానిక టిడిపి నాయకులు, కేఎస్, గిరిధర్ బాబు, సతీష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, దేవేంద్ర, గణపతి, మురుగేష్, శరవణ, రామస్వామి, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎస్ ఎన్ ఎల్ – సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్
### కేవలం రూపాయికే

**గుంటూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 01:**



బి.యస్.యన్.యల్ సరికొత్త ఫ్రీడం ప్లాన్, కేవలం రూ.1 తో 30 రోజుల వ్యాలిడిటి, అపరిమిత కాలింగ్, రోజుకి 2 జిబి డేటా, రోజుకు 100 మెసేజిలు మరియు ఉచిత సింకార్డు ఇవ్వబడుతుందని, ఎం.యన్.పి. వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుం దని, కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బి.యస్.యన్.యల్) గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ సప్పరపు శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియచేశారు. సిమ్‌కార్డు కావలసిన వారు దగ్గరలోని బి.యస్.యన్.యల్ సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు.

### ఆగస్టు 3న కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు
## రాజ్యాంగ పరిరక్షణ ప్రారంభ యాత్రని జయప్రదం చేయండి





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 01:** కుప్పం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద శుక్రవారం రోజు జరిగినటువంటి ప్రత్యేక సమావేశంలో, ఆగస్టు 3 నుండి ప్రారంభం అయ్యేటటువంటి రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం చేయాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తులి బిల్లి అశోక్ బాబు, రాజ్యాంగం అనువాదుకులు దాసరి చెన్నకేశవులు గారు మాల జేఏసీ రాష్ట్ర నాయకులు ఎనముల సుదర్శనం గారు, బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్య క్షులు తులిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ ఈ యొక్క రాష్ట్రంలోని ప్రజలందరకు రాజ్యాం గం పై అవగాహన కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయాలని, రిజర్వేషన్ వర్గీకరణ క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ శాతం అమలు చేయాలని, ఎస్సీలకు రిజర్వేషన్ శాతం పెరిగిన జనాభాకు 20% శాతం పెంచాలని ,దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని, దళితుల మీద జరుగుతున్నటువంటి దాడులను వ్యతిరేకించాలని, యావత్ ఆంధ్ర రాష్ట్ర మొత్తాన్ని చైతన్యం చేయడానికి ఈ యొక్క రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభిస్తున్నామని ,ఈ యొక్క యాత్ర కి యావత్ రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరూ కూడా పాల్గొనాలని, అదేవిధంగా ఈ యొక్క యాత్రలో అన్ని జిల్లాల్లోని ప్రజలందరూ కూడా జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని తెలుగులోకి అనువదించినటువంటి డాక్టర్ చెన్నకేశవులు గారు, రాజ్యాంగం యొక్క హక్కులు విధులు రాజ్యం యొక్క విశిష్టతను యావద రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం స్థానిక మాల నాయకులు, బహుజన నాయకులు బహుజన సేన జిల్లా అధ్యక్షులు జిల్లాఉపాధ్యక్షులు ఎన్ కుమార్, కుప్పం టౌన్ బీసీ అధ్యక్షులు రాము, శాంతిపురం యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు, గురు మూర్తి యూత్ ఉపాధ్యక్షులు, రామకుప్పం మండల అధ్యక్షులు రమణ. మరియు పెద్ద ఎత్తున దళితుల పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం తెలియజేయాలని పిలుపునిచ్చారు.

### నూతనంగా మంజూరు అయిన వితంతు పెన్షన్స్ పంపిణి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్,ఆగస్ట్01**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని 27, 32వ వార్డుల నందు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన శ్రీకాళహస్తిశాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి పేదవాడి గడపకు చేరుస్తుందని పెన్షన్ల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతినెల 1వ తారీకు ఇంటి వద్దకే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుంచి 67 కుటుంబాలు టీడీపీలో చేరిక
## కండువాలు కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్







**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 01:** వైఎస్ఆర్ పార్టీకి షాక్ కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అప్పు ముఖేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు 67 కుటుంబాలు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు. వారిని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలు అమితమైన ప్రేమ అభిమానాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన చూపుతున్నారని. ఆయన కూడా దానికి రెట్టింపు స్థాయిలో కుప్పం ప్రజలపై అమితమైన ప్రేమ పెట్టుకున్నారని. ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి శుక్రవారం రోజు కొత్తపేటలో ఇంతమంది పార్టీలోకి చేరడం శుభ సూచికమని అభివృద్ధి, ప్రశాంతత, అవినీతి లేని పాలన కోరుకునే ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు గారితో నడవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఆరు నెలల్లో కొత్తపేట రూపు రేఖలు మారుతాయని పేర్కొన్నారు న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, సీనియర్ నాయకులు, గోపీనాథ్,11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, డాక్టర్ సుధీర్, మంజునాథ్ కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముకేష్, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప,మహేంద్ర, తిరుమగళ్,వార్డు పార్టీ అధ్యక్షులు మురళి,లోకేష్, సుకుమార్,బూత్ ఇన్చార్జులు కృష్ణ, రాహుల్, సురేష్,ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా పని చేస్తున్నాం

**ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం.**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు (ఢిల్లీ), చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 01:** ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా.ఏపీ కూటమిఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళప్రసాదరావు ఓ ప్రకట నలో తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తు న్నట్లు ఆయన వెల్లడించారు.ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,ఏ.పీ.సర్వతో ముఖా భివృద్ధికి కేంద్రం ప్రభుత్వం..,శాఖల వారీగా.., అందిస్తున్న తోడ్పాటు అభినందనీ యమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్‌ను ప్రగతి పథం వైపు అడుగులే యించాలన్నదే తన సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపి స్తోందన్నా రు. ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం–బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాల ను పార్లమెంటులో లేవనెత్తి..,కార్యరూపం దాల్చే వ్విధంగా ప్రయత్నం చేస్తున్నామ న్నారు. అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమ రావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముం దుకు సాగుతున్నామనిఆయన చెప్పారు. అమరావతి అభివృద్ధికి సహకారం..,, మామిడిరైతుల సమస్యకుపరి ష్కారమైన మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.



## ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 01:** శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగ గ్రామ సచివాలయంలో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాలు యొక్క విశిష్ట తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. తల్లి పాలు కనీసం 6 నెలలు పాటు ఇవ్వాలని తరువాత అనుబంధ పోషకాలు అంధువ్వాలని, తల్లి పాలల్లో వ్యాధి నిరోధక శక్తీ, బిడ్డకు కావాల్సిన పోసకాలు ఉంటాయని. తల్లి బిడ్డకు చనుభాలు ఇవ్వడం ద్యారా బ్రెస్ట్ కాన్సర్ తల్లికి రాకుండా ఉంటుందని. మొదటి రెండు, మూడు సంవత్సరాలలో బిడ్డ మెదడు పెరుగుదల మానసిక వికాసం చెందుతుందని సీడీపీఓ. తెలియజేయడం జరిగింది. మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు ద్వారా బాలింతలు, గర్భవతులకు పౌష్టిక ఆహారం అందిస్తూ. సమగ్ర శిశు సంరక్షణ చేస్తున్నదని తల్లి ఏ బహిరంగ ప్రదేశంలో ఉన్న అనగా బస్టాండ్, రైల్వే స్టేషన్,దేవాలయులు ప్రభుత్వ కార్యాలయలలో బిడ్డకు చనుభాలు ఇవ్వడానికి ప్రత్యేక ఏర్పాటు గదులు కేటాయించడానికి చర్యలు చేపట్టారని, తల్లిపాలు త్రాగిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధిద్ధామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సీడీపీఓ, సూపర్ వైజర్,మాజీ సర్పంచ్ సోయిండి ఈశ్వర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, ఎం.ఎల్.హెచ్.ఓ, స్కూల్ హెడ్ మాస్టర్,టీచర్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, ఆశవర్కర్ గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

### అవ్వ తాతలకు పెన్షన్ అందించిన
## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 01:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, కడ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అవ్వ తాతలకు పెన్షన్ అందజేశారు. శుక్రవారం మున్సపాలిటీ పరిధిలోని 14 వ వార్డ్లో పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అవ్వ తాతల మొహంలో సంతోషం చూసేందుకు ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే ఫించని అందజేసినట్లు చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన మాట ప్రకారం పించిని పెంచినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలని అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జిమ్ దాము, మైనారిటీ నేత జాకీర్, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మణిరత్నం, డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో టిడిపి చేరిన వైసిపి కుటుంబాలు



**రామకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 01:** కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం త్వరలో జరగనున్న మణింద్రం పంచాయతీ ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం మరియు కడ అడ్వైసింగ్ కమిటీ మెంబర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ చేరికలు విభాగం అధ్యక్షుడు డాక్టర్ సురేష్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు రామకుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి రానున్న అన్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ననియల తాండాకు చెందిన నాగరాజు నాయక్ అనే వైకాపా కార్యకర్త తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి తెదేపాలోకి సాదరంగా ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల ముఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143